జిల్లా పంచాయతీ అధికారిగా దేవరాజు

డీపీవో దేవరాజును సన్మానిస్తున్న పీసా కోఆర్డినేటర్లు

ములుగురూరల్, సెప్టెంబర్ 4 : ములుగు జిల్లా పంచాయతీ అధికారిగా ఒంటేరు దేవరాజును ప్రభుత్వం నియమించగా బుధవారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఎల్పీవోగా పనిచేసిన దేవరాజు సంవత్సరం క్రితం పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా డీపీవోగా బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం చేపట్టిన బదిలీలలో దేవరాజు తిరిగి ములుగు డీపీవోగా నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా పీసా కోఆర్డినేటర్లు, మొబిలైజర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు డీపీవోను వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం తెలిపారు.

కార్యక్రమంలో పీసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు ముత్యాలరావు, వజ్జ రాజు, సాయి బాబ, కృష్ణ, విజయ్, లక్ష్మీనారాయణ, సర్వేశ్వర్‌రావు, రమేశ్, నర్సింహారావు, చంద్రయ్య, నగేశ్, కరుణాకర్, విజయ్ బాబు, కృష్ణ, మల్లిఖార్జున్‌రావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షులు కుమారస్వామి, రమాదేవి పాల్గొన్నారు.

భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 4 : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావొద్దని, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాటులో అలసత్వం వహించొద్దని సూచించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్‌తో పాటు అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామన్నారు. కలెక్టరేట్‌లో 9030632608, 18004251123 నంబర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులకు అనుమతి లేదన్నారు. ముందస్తు చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం విధులు అభినందనీయమన్నారు. వర్షాలు, వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబర్చాలని సూచించారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు

ములుగురూరల్, సెప్టెంబర్ 4 : ములుగు జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ ఎం సంపత్‌రావు అన్నారు. అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంపత్‌రావును ఉద్యోగ సంఘాల నాయకులు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి సంపత్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. టీఎన్‌జీవో అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షులు కుమారస్వామి, రమాదేవి, నాయకులు అనిల్‌కుమార్, ప్రదీప్, ఈశ్వర్, రాంగోపాల్, రమేశ్, అనిల్‌కుమార్, శ్రీవాణి, శ్రావ్య, నిరంజన్‌రెడ్డి, నర్సయ్య, పరంసింగ్, కోటేశ్వర్ ఉన్నారు.

డీజేలకు అనుమతి లేదు : డీఎస్పీ

మత పెద్దలతో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్

ములుగురూరల్, సెప్టెంబర్ 4 : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద, ఊరేగింపులలో డీజేలకు అనుమతి లేదని డీఎస్పీ రవీందర్ అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో మత పెద్దలతో డీఎస్పీ శాంతి సమావేశం నిర్వహించి మాట్లాడారు. గణేశ్ విగ్రహాలు తీసుకువచ్చే సమయంలో ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఇతర మతస్తులను కించపరిచేలా ప్రసంగాలను చేయవద్దని సూచించారు. మండపాలలో మద్యం సేవించడం, పేకాట ఆడటం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. మైక్ అనుమతి కోసం పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు, హిందు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ధర్నాకు తరలిన ఉద్యోగులు

గణపురం, సెప్టెంబర్ 4: మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న బీసీ, ఓసీ ఉద్యోగులు విద్యుత్ సౌధ మహా ధర్నాకు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం జూన్ 2, 2014 నుంచి ఇచ్చిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని, సర్వీస్ రెగ్యులైజేషన్ ప్రకారం నేరుగా నియమించిన ఉద్యోగుల మెరిట్ ఆధారంగా సీనియారిటీ ప్రటించాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల కు ఏపీఎస్ఈబీ నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేటీపీపీ బీ సీ, ఓసీ జేఏసీ నాయకులు అశోక్, బా లబ్రహ్మచారి, ఫణికుమార్, సతీశ్, ఊ రుగొండ సమ్మయ్య పాల్గొన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

కాటారం, సెప్టెంబర్ 4 : మండలంలోని దామెరకుంట తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఎంపీసీ విభాగంలో ఖాళీ సీట్ల భర్తీకి గురువారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే మానస తెలిపారు. 31 సీట్లలో ఎస్సీ-22, ఎస్టీ-1, సీసీ-1, బీసీ-5, ఓసీ-1, మైనార్టీ-1 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు గురువారం కళాశాలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయమందిస్తున్న నాగజ్యోతి

మంగపేట, సెప్టెంబర్ 4 : ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆమె బుధవారం పర్యటించారు. బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండ శ్రీనివాస్ కూతురు పూజ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయమందించారు. వాడగూడెంకు చెందిన చిక్కుల రమణ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని, కత్తిగూడెంలో ఇమ్మడి ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5వేలు, రూ.2వేల చొప్పున సాయమందించారు. తిమ్మంపేటకు చెందిన పాత్రికేయుడు బోడ ప్రవీణ్ జ్వరంతో బాధపడుతుండగా ఆర్థిక సాయమందించారు. అకినేపల్లిమల్లారం గ్రామ ప్రధాన కార్యదర్శి దొడ్డ ప్రశాంత్ కంటి శస్త్ర చికిత్స చేయించుకోగా పరామర్శించారు. కొత్తమల్లూరులో ఇటీవల ఇల్లు కాలిపోయిన రెబ్బల రాములు కుటుంబంతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. అనంతరం నాగజ్యోతి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పార్టీ శ్రేణులు ఎవరూ అధైర్య పడొద్దన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, యడ్లపెల్లి నర్సింహారావు, చిలకమర్రి రాజేందర్, కొమరం ధనలక్ష్మి, సిద్ధంశెట్టి లక్ష్మణ్‌రావు, మలికంటి శంకర్, చల్లగురుగుల తిరుపతి, సురేందర్, మూర్తి, శోభన్, గుండారపు రమేశ్, రూప భద్రయ్య, రొడ్డ సుదర్శన్, తుక్కని శ్రీనివాస్, మునిగాల సాంబులు, ఎగ్గడి అర్జున్, రాజమల్ల సుకుమార్, కర్రి శ్రీను, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, గంధం కిశోర్, దూలగొండ సాంబశివరావు, బియ్యని శ్రీనివాస్, మునిగల నరేశ్, నర్సింహారావు, నరేశ్, కృష్ణవేణి, నాగలక్ష్మి, సరిత, సావిత్రి పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 4: క్రమ శిక్షణతో పనిచేసి రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి సింగరేణి భూపాలపల్లి జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో డిస్మిస్ అయిన ఐదుగురు కార్మికులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ డిస్మిస్ అయిన కార్మికులు అంకిత భావంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, డీవై పీఎం క్రాంతికుమార్, డీవైఎస్ఈ పొన్న ప్రదీప్, ఎస్టేట్ ఆఫీసర్ వీసాగర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ ఎన్నిక

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 4: టీజీ ఎన్పీడీసీఎల్ జయశంకర్ భూపాలపల్లి డివిజన్ ఆఫీస్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జిల్లా జేఏసీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా తిప్పారపు రాజు, కన్వీనర్‌గా మోత్కూరి కోటి, కో చైర్మన్‌గా ఎల్ రాజయ్య, కో కన్వీనర్‌గా కోసరి భాస్కర్, ట్రెజరర్‌గా ధన్యాపు స్వామి, కమిటీ మెంబర్లుగా చిలువేరు శ్రీధర్, విద్యాసాగర్, దాసు రామయ్య, కొత్తూరు మధు, బామన్లపెల్లి రమేశ్, సెక్షన్ ఇన్‌చార్జిలుగా చారి, రాజు, ప్రశాంత్, వేణు, తిప్పరపు శ్రీనివాస్, శ్రీకాంత్, మూర్తి, యాల్ల సురేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, విజేందర్ ఎన్నికయ్యారు.

ఉద్యోగికి బదిలీలు సర్వ సాధారణం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 4: ప్రతి ఉద్యోగికి పదోన్నతులు, బదిలీలు సర్వ సాధారణమని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఉప సంచాలకుడిగా పదోన్నతి పొంది యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లిన కొంగర సామ్యూల్‌కు ఆత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అప్పగించిన విధుల నిర్వహణలో సామ్యూల్ అంకితభావం ప్రదర్శించారన్నారు. అనంతరం మెమెంటోలు, శాలువాతో ఘనంగా కలెక్టర్ సత్కరించారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, టీజీవో కార్యదర్శి సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, మాజీ కార్యదర్శి ఆంజనేయులు, టీఎన్జీవో అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి

ములుగురూరల్, సెప్టెంబర్ 4 : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలో నివసిస్తున్న ఇండ్లను ప్రజలు ఖాళీ చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అత్యవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పనిచేసేందుకు ములుగు కలెక్టరేట్‌తోపాటు ఐటీడీఏ ఏటూరునాగారంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న మూడు రోజులు మరింత క్లిష్టమైనవని, ముంపు సమస్యలపై అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

ఇండ్లను ఖాళీ చేయాలని నోటీసులు..

ఏటూరునాగారం, సెప్టెంబర్ 4 : గ్రామాల్లో శిథిలావస్థలో నివసిస్తున్న ఇండ్ల కుటుంబాలకు నోటీసులు జారీ చేశారు. వర్షాలు తీవ్రంగా ఉన్నందున ఇండ్లు కూలి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందున ఖాళీ చేయాలని ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రచారం చేస్తూ ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేశారు.

'దళిత బంధు' సమావేశాన్ని విజయవంతం చేయాలి

మహదేవపూర్, సెప్టెంబర్ 4 : దళిత బంధు లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న మంథని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించనున్న సమావేశానికి లబ్ధిదారులు తరలివచ్చి విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు నౌపుల సంపత్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత బంధు.. ధర్మ యుద్ధం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. లబ్ధిదారులకు న్యాయం చేయాలని పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు వేమునూరి జక్కయ్య, మెరుగు లక్ష్మణ్, చకినారపు తారాచందు, లింగాల రామయ్య, తలారి గట్టయ్య, అయిల్ల సమ్మయ్య, మోటం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అందుబాటులో విద్యుత్ మీటర్లు

చిట్యాల, సెప్టెంబర్ 4 : గృహజ్యోతి పథకం కింద వినియోగదారులకు విద్యుత్ మీటర్లు అందుబాటులో ఉన్నాయని ఏఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు రూ.825, పాస్ ఫొటో, ఆధార్ కార్డుతో మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. సెప్టెంబర్ 1 నుంచి మీటర్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని, బీపీఎల్ కుటుంబాలు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈనెల 17 నుంచి నూతన మీటర్లకు గృహజ్యోతిలో భాగంగా నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాధులు సోకకుండా చూడాలి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 4: వర్షాకాలంలో విద్యార్థులకు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రతిపాదనలు తయారు చేసి తీసుకురావాలని సూచించారు.

నిండు కుండల్లా చెరువులు

- మత్తడి పోస్తున్న వంగపల్లి చెరువు
- అలుగుకు చేరువలో గణపసముద్రం

మత్తడి పోస్తున్న గణపురం మండలం వంగపల్లి చెరువు

జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షపాతం పెద్దగా నమోదు కాకపోయినప్పటికీ వరద ప్రవాహం పెరుగుతూనే ఉంది. చెరువులు మత్తడి దుంకుతున్నాయి. కాళేశ్వరం వద్ద గోదావరి శాంతించింది. అన్నారం, మేడిగడ్డ బరాజ్‌లలో వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. భూపాలపల్లి నియోజకవర్గంలో చెరువులు మత్తడి పోస్తున్నాయి. గణపురం మండలం వంగపల్లి చెరువు మత్తడి పోస్తుండగా, గణపసముద్రం చెరువు 28 అడుగులకు చేరుకుంది. మరో రెండు అడుగులు చేరితే మత్తడిపోస్తే మోరంచ వరద ఉధృతి పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మోరంచ ప్రవాహం వార్నింగ్ లెవల్‌లో ఉంది. ఇప్పటికే జిల్లాలో 498 చెరువులు అలుగు పడినట్లు అధికారులు చెప్తున్నారు. 580 చెరువులు మత్తడికి చేరువలో ఉన్నాయని, కాటారం డివిజన్‌లో 3 చెరువులకు గండ్లు పడినట్లు ఐబీ అధికారులు వెల్లడించారు.

పెద్దపల్లి నుంచి కాటారానికి బీసీ బాలుర గురుకులం

కాటారం, సెప్టెంబర్ 4 : పెద్దపల్లి జిల్లా మంథని మండలం వెంకటాపూర్ నుంచి బీసీ గురుకులాన్ని కాటారం మండలానికి మార్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు సామగ్రి రావడంతో గురువారం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. 2018లో కాటారం మండలానికి మంజూరైన బీసీ సంక్షేమ గురుకులాన్ని సరైన వసతులున్న భవనం లేక పెద్దపల్లి జిల్లాలో 2019లో ప్రారంభించారు. గత ఏడాది నుంచి భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేయగా అధికారులు గురుకులాన్ని రామగుండం తరలించేందుకు యత్నించారు. మంత్రి శ్రీధర్‌బాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి మండల కేంద్రానికి బీసీ గురుకులాన్ని తరలించాలని ఆదేశించారు.

ఓ ప్రైవేటు విద్యా సంస్థను నడిపిన భవనాన్ని అద్దె ప్రాతిపదికన తీసుకొని గురుకులంను కొనసాగించేందుకు చర్యలు చేపట్టారు. 165 మంది విద్యార్థులతో స్థానికంగా గురుకులం ప్రారంభం కానున్నది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో సీట్ల భర్తీ చేయనున్నట్లు ఇన్‌చార్జి వేణుగోపాల్ తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

డీఎంహెచ్‌వో అప్పయ్య


చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

మంగపేట, సెప్టెంబర్ 4 : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడారు. గ్రామాల్లో జ్వరాలు వ్యాపిస్తున్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ పరిధిలోని దోమెడ, పరిసర పల్లెలను సందర్శించారు. దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం మూడు పీహెచ్‌సీల వైద్య సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీవర్ సర్వే, యాంటీ లార్వా మెజర్స్, వ్యాక్సినేషన్ తదితర వైద్య సేవల గురించి సమీక్షించారు. వైద్య శిబిరాల వివరాలను పరిశీలించారు. సమావేశంలో వైద్యులు నిఖిల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మైలారం గుట్ట భూమిని కాపాడాలి

గణపురం, సెప్టెంబర్ 4 : మండలంలోని మైలారం, గాంధీనగర్ గ్రామాల మధ్య గుట్టపై ఉన్న ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని ధర్మ సమజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుండె రవి డిమాండ్ చేశారు బుధవారం ఆయన మాట్లాడుతూ 204, 205 సర్వే నంబర్‌లో సుమారు 750 ఎకరాల భూమి ఉందన్నారు. దానిని కొందరు కబ్జా చేసి హద్దులు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. మైలారం, గాంధీనగర్‌కు పట్వారిగా ఉన్న వ్యక్తి, మరికొందరు అధికారులు ఇష్టం వచ్చినట్లు దొంగ పట్టాలు ఇచ్చారన్నారు. దీనిని ఒక కానిస్టేబుల్ మాత్రమే కబ్జా చేయలేదని, గాంధీనగర్, మైలారం గ్రామాలకు చెందిన చోటామోటా నాయకులు లంచం ఇచ్చి పట్టాలు పొందారన్నారు. భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. అధికారులు స్పందించి భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని, లేకుంటే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

తగ్గుతున్న గోదావరి ప్రవాహం

రేగుమాగు వద్ద వెళ్తున్న వాహనాలు

వాజేడు, సెప్టెంబర్ 4 : ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు మండలంలో గత రెండురోజులుగా పెరుగుతున్న గోదావరి బుధవారం క్రమంగా తగ్గుముఖం పడుతున్నది. పేరూరు వద్ద బుధవారం రాత్రి 7 గంటలకు 15.240 మీటర్లకు చేరుకున్నట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. చీకుపల్లి, పెద్దగొల్లగూడెం బ్రిడ్జిల వద్ద వరద పరిస్థితిని తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మ పరిశీలించారు. టేకులగూడెం గ్రామ శివారులోని రేగుమాగు వాగు బ్రిడ్జి వద్ద ఉన్న హైదరాబాద్ టూ భూపాలపట్నం 163 జాతీయ రహదారిపై నీరు తగ్గుముఖం పట్టడంతో రాకపోకలు సాగాయి.

బొగత జలపాతాన్ని సందర్శించిన పీసీసీఎఫ్‌వో

వాజేడు, సెప్టెంబర్ 4 : మండలంలోని బొగత జలపాతాన్ని బుధవారం అటవీశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి (పీసీసీఎఫ్‌వో) రాకేశ్‌మోహన్ డోబ్రియల్ సందర్శించారు. జలపాతం వ్యూపాయింట్‌తో పాటు పైభాగంలో నీటి ప్రవహం వస్తున్న తీరును పరిశీలించారు. జలపాతం వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎఫ్‌వో ప్రభాకర్, ములుగు డీఎఫ్‌వో, అటవీశాఖ అధికారులు ఉన్నారు.

చలివాగు వంతెన పునఃప్రారంభం

వంతెనను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే జీఎస్సార్

టేకుమట్ల, సెప్టెంబర్ 4 : టేకుమట్ల- రాఘవరెడ్డిపేట చలివాగుపై పునః నిర్మించిన వంతెనను బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో వరదకు తెగిన వంతెన పునఃనిర్మాణానికి రూ.4.70 కోట్లు నిధులు కేటాయించి పూర్తి చేసినట్లు చెప్పారు. అనుకున్న సమయానికి నాణ్యతతో పూర్తి చేసిన కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. నేటి నుంచి వాగు అవతలి గ్రామాలైన రాఘవారెడ్డిపేట, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, బండపల్లి, కుందనపల్లి, ఎంపేడు, వెల్లంపల్లి, దుబ్యాల, మందలోరిపల్లి గ్రామాలకు మండలకేంద్రంతో రవాణా కొనసాగనుంది. అంతకు ముందు మండలంలోని 15 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, చీఫ్ ఇంజినీర్ మోహన్ నాయక్, ఎస్ఈ, డీఈ, ఏఈలు, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేశ్, కాంట్రాక్టర్స్ రవీందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

నివాళులర్పిస్తున్న పుట్ట మధు

మహదేవపూర్, సెప్టెంబర్ 4 : మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ , కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గ్రామానికి వెళ్లి కృష్ణమూర్తి మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, ఉప సర్పంచ